# BhaktiMala

# భక్తిమాల ಭಕ್ತಿ ಮಾಲಾ

October, 1994





# భక్తిమాల

## తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక

ముక్తికన్యా వివాహేచ్ఛా యద్యస్తి తవ మానసే ।
ఆత్మాలంకరణార్థాయ భక్తిమాలాం గలే ధర ॥


సంస్థాపకులు : శ్రీ దత్త పీఠాధిపతి

శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

సంపాదకుడు
శ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి

సహకార సంపాదకులు
శ్రీ షడ్దర్శనం సోమసుందరశర్మ
శ్రీ రమణ కుమార్

పుష్పగుచ్ఛం 17 అక్టోబర్ 1994 పుష్పం 10


**ఉద్గచ్ఛతా సాంద్రమయూఖజాలే**
**నాచ్ఛాదితాచ్ఛద్యుతి వక్త్రబింబం।**
**గంభీరముద్రాంచిత నేత్ర మీడే**
**మంత్రోపదేశోద్యత మత్రిదత్తం॥**

(శ్రీదత్త ధ్యానమాలిక)

సహజంగానే పరిశుద్ధ కాంతులీనే ఆయన ముఖం, మంత్రోపదేశ సమయంలో మరింత పొడుచుకొని వచ్చే కాంతి కిరణాలతో దట్టంగా కప్పివేయబడి వుంటుంది. ఆయన కన్నులు గంభీర ముద్రతో వుంటాయి. అట్టి దత్తాత్రేయ గురు దేవుని స్తుతిస్తున్నాను.

## సూక్తి మంజరి

ఇతరులు సుఖపడుతూ ఉంటే చూసి ఆనందించేవాళ్ళు అరుదే గాని, అక్కడక్కడ కనిపిస్తూ ఉంటారు. వారిలాగా ఉండమని మహాత్ములు మనకు బోధిస్తూ ఉంటారు. అది చాలా కష్టసాధ్యమైన విషయమని సామాన్య జనం అనుకుంటూ ఉంటారు. కానీ, నిజానికి మనలో ప్రతి ఒక్కరూ కొందరి విషయంలో నిస్వార్థం గానే వ్యవహరిస్తూ వున్నారు.

కొడుకులు పెద్దవాళ్ళై, పెద్ద పదవులు వచ్చి తమను మరచి పోయినా, ఆ తల్లిదండ్రులు మాత్రం పిల్లలను తలచుకొని ఆనంద పడుతూనే వుంటారు. కూతుళ్ళ విషయంలో ఇది మరింత స్పష్టంగా కనిపిస్తుంది. అల్లారు ముద్దుగా పెంచిన ఆడపిల్లను, అల్లుడి చేతిలో పెట్టి వారిద్దరూ సంతోషంగా వుంటే ఎంతో మురిసి పోతూ వుంటారు తల్లిదండ్రులు. ఇది కూడా ఇతరులు సుఖంగా వుంటే చూసి సంతోషించటమే. దీనిని ఎవరూ బోధించలేదు. దానంతటదే సీకు పుట్టింది. దీనిని ఆసరాగా చేసికొని, ఇదే భావాన్ని అందరి విషయం లోనూ, అన్ని సమయాలలోను అలవాటు చేసుకుంటే అది అసలైన నిస్వార్థత అవుతుంది.

అలాగే తను చేసే ప్రతి సత్కర్మకు వచ్చే ఫలితం తను ఒక్కడికే కాక, అందరికీ చేరాలని మానవుడు సంకల్పించాలి. ఒక ఫలం అందరికీ చేరాలంటే దాన్ని మనం పరమాత్మకు అర్పించాలి. అప్పుడది అందరికీ చేరుతుంది. ఈ సాధన కష్టసాధ్యమయినది కాదని, ఆడపిల్లను అల్లుని చేతిలో పెట్టడం ఎంత ఆనందకరమో కర్మఫలాన్ని ఈశ్వరార్పణ చేయటంకూడా అంతే ఆనందకరమని, ఆ మెట్టును చూసి, అలాగే ఈమెట్టునుగూడా అలవాటు చేసుకోమని సాధనలోని కిటుకును బోధిస్తోంది ఈ సూక్తి. గమనించండి_

స్వ పుత్రీమివ సత్కర్మ
రేఖాం పోషయ వర్ధయ।
తత్ఫలం తు పరాయేవ
పరాయ ముదితో దిశ॥

పసి (ఆడ) బిడ్డను పెంచినట్లుగా (మొదట్లో సన్నగా వున్న) నీ సత్కర్మలను సరిగా పోషించి బాగా పెంచు. ఆపిల్ల పెరిగి పెద్దదయ్యే సరికి సంతోషంగా దాన్ని ఒక భర్తకు ఇచ్చివేసినట్లుగానే, నీ కర్మను గూడా ఫలదశ వచ్చే సరికి పరమేశ్వరుడికి ఆనందంగా సమర్పించు.

—శ్రీ స్వామీజీ

— ○ —

## పిల్లలూ, మీరు మీకు తెలుసా?

### ఉపమన్యువు

ఇతడు ఒక ముని బాలుడు. ఐహిక సంపదమీద ఏ మాత్రము దృష్టిలేని తల్లిదండ్రులు, పల్లెలకు సుదూరంగా అడవులలో నివసించ సాగారు. తండ్రికి దాదాపు రోజంతా ధ్యానమే. అడవిలో కాచిన పళ్ళు, తల్లి లాలింపులు ఈ కుర్రవాడికి జీవనాధారాలుగా ఉంటున్నాయి. తలవని తలపుగా ఒక రోజున ఒక బాటసారి వల్ల తియ్యని ఆవుపాల రుచి తెలిసింది ఉపమన్యువుకు. ఆ మరునాడు మళ్ళీ పాలు కావాలని తల్లి దగ్గర పట్టుబట్టాడు. పాలమాట మరిపించటం శక్యం గాక ఆ తల్లి నీళ్ళలో నివ్వెర ధాన్యాల పిండి కలిపి పాలని ఇచ్చింది. అవి పాలు కావని గ్రహించిన పసివాడి ఏడుపు మరీ మిక్కుటమయింది. విసిగి పోయిన తల్లి "పాలు కావాలంటే శివుణ్ణి అడగాలిరా, ఆయన

రావాలంటే తపస్సు చేయాలిరా" అన్నది. ఏమి చిత్రమో ఈ మాటలు ఆ పసివాడి హృదయంలో ఏవో పూర్వ జన్మల సంస్కారాలను నిద్రలేపినై. నేనే శివుడి కోసమై తపస్సు చేస్తానని తక్షణమే తపస్సులోకి దిగిపోయాడు.

కొంత కాలానికి శివుడికి ఈ కుర్రవాడిని ఇంకా పరీక్ష చేయాలనిపించింది. ఆయన ఇంద్రుడి రూపంలో ప్రత్యక్షమై, "ఏం కావాలో కోరుకో" అన్నాడు. ఆ బాలుడు "అయ్యా! నేను శివుణ్ణి గూర్చి తపస్సు చేస్తున్నాను. మా అమ్మ చెప్పిన శివుడి గుర్తులు మీలో లేవు. మీ వరాలు నాకక్కరలేదు" అన్నాడు."బాబూ నువ్వు పసివాడివి. శివుడు వచ్చేంత తపస్సు నువ్వు చెయ్యలేవు. నీకు కావలసింది నేనే ఇవ్వగలను. కోరుకో" అన్నాడు ఇంద్ర రూపంలోని శివుడు. బాలుడు కోపించి మంత్రించిన విభూతిని ఇంద్రుడిపై చల్లాడు. వెంటనే శివుడిమాయ పటాపంచలై శివరూపం సాక్షాత్కరించింది. అప్పుడు ఉపమన్యుడు కొంచెం పాలు కావాలి అన్నాడు. ఆ బాలుడి దీక్షకు పొంగిపోయిన పరమశివుడు పాల సముద్రము, పెరుగు సముద్రము సృష్టించి ఆ రెంటికి ఆ ముని బాలుణ్ణి అధిపతిని చేశాడు.

స్థిరమైన దీక్ష పసివారికైనా సరే ఎంత ఫలితమిస్తుందో చూశారా?

పరమపూజ్య శ్రీ స్వామీజీ వారి దివ్యాశీస్సులనర్థిస్తూ

జె. రామ చంద్రయ్య

బనారస్ శిల్క్ ప్యాలెస్

ఆర్.పి. రోడ్, సికింద్రాబాదు.

Specialists in: Wedding Sarees, Suitings & Shirtings

Phones: Shop: 802860, 801482

# ?..........................సమాధానం

( సందేహాలను తొలగించటంలో, సమాధానం కలిగించటంలో గురుదేవులు పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారికి గల ప్రజ్ఞ అసాధారణమైనది. శిష్యుల హృదయాలలో శ్రీ గురుదేవులు తెచ్చే పరివర్తనలే నిజానికి నిజమైన సమాధానాలు. అయినప్పటికీ ప్రశ్నలు, సమాధానాలు గురుశిష్య సంబంధంలో మొదటి మెట్టు. కనుకనే ఈ శీర్షిక క్రింద భక్తుల సందేహాలకు శ్రీవారి సమాధానాలను ధారావాహికగా అందించదలచాము. సన్ డే క్రానికల్ పత్రిక జరిపిన ఇంటర్వ్యూలోని ప్రశ్నలతో ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాము. వ్యక్తిగత సమస్యలుగాక ఆధ్యాత్మిక విషయాలపై ప్రశ్నలు పంపితే వాటికి శ్రీ గురుదేవుల సమాధానాలను వీలువెంబడి ప్రచురించగలము. ) (గత సంచిక తరువాయి)

## " నేనొక సూపర్ బజారును "

( సన్ డే క్రానికల్ పక్షాన శ్రీ జె. శేషశాయి పూజ్య శ్రీగణపతిసచ్చిదానంద స్వామీజీని 17-12-98 న కలిసి ఇంటర్వ్యూ చేసి ఆవివరాలను 26-12-1998న తమ పత్రికలో ప్రకటించారు. వారి సౌజన్యంతో ఆ ఇంటర్వ్యూ వివరాలను పాఠకులకు అందిస్తున్నాం. )

*ప్రజలు **M.TV** చూస్తున్నారు. ఉద్యోగాలు వస్తున్నాయని **M.TV** చూస్తున్నారా?

•అమెరికాలో ఇంతకన్నా ఆసక్తిదాయకమైన ఛానల్స్ ఉన్నాయి. కానీ ఇప్పుడు ఎంతమంది అక్కడి ప్రజలు వాటిని చూస్తున్నారు. మన దేశానికి **M.TV** క్రొత్త అందువల్ల ఆసక్తికరంగా ఉంది. కొంచెం కాలం పోతే విసుగు పుడుతుంది.

*మార్పు తేవటానికి మీరేం చేయగలరు?

•ఎంతో కొంత చేస్తూనే ఉన్నాను. ఇంకా ఎక్కువ చేయలేక పోతున్నానని సిగ్గు పడుతున్నాను.

*మీరు చాలా దేశాలు తిరిగారు. భారతీయులు తెలివిలో

పాశ్చాత్యులకు తీసిపోరని అందరు అంగీకరించిన విషయమే. మరి మనము ఎందుకు అభివృద్ధి చెందటం లేదు?

♦మనకు ముడి పదార్థాలు సమృద్ధిగానే ఉన్నాయి. కానీ మనం సద్వినియోగ పరచుకోవటం లేదు. వారికవి తక్కువే ఉన్నా వినియోగం సరిగా చేసుకుంటున్నారు. వారేపని చేసినా పంచ ప్రాణాలు పెట్టి చేస్తారు. మనం ఆషామాషీగా చేస్తాము. వారు చాలా తక్కువ సెలవలు వాడుకుంటారు. మన వారు కార్యాలయంలో ఉన్నా సెలవులో ఉన్నట్టు లెక్క. అందువల్లే వారు అభివృద్ధి చెందుతున్నారు. కలలను నిజం చేసుకునేందుకు శ్రమించి పని చేయటం మనకు చేతకాదు. మనకు ఆధ్యాత్మిక తత్వంలోనూ ఆసక్తి లేదు. "పనే పూజ"అని ఆలోచించటం మొదలు పెట్టిన రోజునే మనం పురోగమించ గలం.

*నాద చికిత్స మీద మీరు చాలా కృషి చేశారు. ఈ విధానంలో చికిత్సకుడు, రోగి ఇద్దరూ కూడా మంచి ఏకాగ్రతను కలిగి ఉండటం ఆవశ్యకం కదా! మరి సామాన్య రోగికి అంతటి శక్తి ఉందని మీరు భావిస్తున్నారా?

♦మా ఆశ్రమంలో ప్రజలకు ఏకాగ్రతను వృద్ధి పొందించుకొనే విధానాలపై శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

*ఒకరికి పాశ్చాత్య సంగీతం ఇష్టమనుకోండి అలాంటి వ్యక్తి భారతీయ సంగీతంపై ఆధారపడ్డ మీ నాదచికిత్సకు ప్రతిస్పందిస్తాడా?

♦పాశ్చాత్య సంగీతంలో కూడా శ్రావ్యమైన మృదు రాగాలున్నాయి.

*సంగీతానికి, నక్షత్రాలకు సంబంధమున్నదనీ, ఈ సంబంధాన్ని చికిత్సకై వినియోగించుకోవచ్చనీ మీ పరిశోధన నిరూపించింది. దీనిని గురించి వివరించగలరా?

♦వ్యక్తి యొక్క జన్మ నక్షత్రాన్ని ప్రభావితం చేయగల రాగాలను మేము గుర్తించుతున్నాము. అట్టి రాగాన్ని పాడితే అతడు బాగుపడతాడు. అలాగే ఒక్కొక్క వ్యాధికి, ఒక్కొక్క నక్షత్రం ఉంది. వీటిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నాము. ఇది చాలా దీర్ఘకాలిక ప్రణాళిక. రెండు నిమిషాల చికిత్స కాదు.

*సంగీతం అన్ని వ్యాధులను నయం చేయగలదా?

♦లేదు. సంగీతం వ్యాధులను అదుపులో ఉంచుతుంది.

*మీ కృషికి, డా॥ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారి కృషికి భేదమేమిటి?

♦ఆయన కృషి గురించి నాకెక్కువ తెలియదు.

*కాంచీమఠం మీద జరిగిన " రైడ్స్ " గురించి మీరేమని భావిస్తున్నారు?

♦ఆ పీఠం మీద నాకు గొప్ప గౌరవం ఉంది. అది శక్తిగల పీఠం. అలాంటి వార్తలకు నేను ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వను. మీకు ఆ మఠం మీద గౌరవం ఉంటే దయచేసి అక్కడికే వెళ్ళి సత్యం విచారించండి. అలాంటి వార్తలను నేను నమ్మను.

*ఒకానొక ఇంటర్వ్యూలో మహిమను చూపే స్వాములను పాములనాడించే పాముల వాళ్ళు మీరు ఖండనగా మాట్లాడారు ............

♦పాముల వాళ్ళు కూడా కొన్ని వ్యాధులను తగ్గించగలరు. అందుచేత మనం వారిని గురించి అల్పంగా మాట్లాడలేము.

*మీరు మహిమలకు వ్యతిరేకి, అయినా మీ దగ్గరికి చాలా మంది వస్తున్నారు. ఎందువల్ల?

♦నేనొక సంపూర్ణమైన "సూపర్ బజారును". ఏంకావాలన్నా సరే- అధ్యాత్మికత అయినా సరే, సంగీతమయినా సరే, నాద చికిత్స అయినా సరే - ఇక్కడ దొరుకుతుంది.



# చరిత్ర

( శ్రీ కుప్పా వెంకట కృష్ణమూర్తి రచించిన శ్రీ గురుదేవుల దివ్య చరితను ధారావాహికంగా ప్రచురించమని అంతులేని పత్రిక భక్తుల నుండి బహుముఖాలుగా వస్తోంది. అది బృహద్గ్రంథమవటం వల్ల దానిని అక్కడక్కడ సంగ్రహిస్తూ ఈ ధారావాహికను మీకు సమర్పిస్తున్నాము. )

**1వ అధ్యాయము .... .... .... .... .... .... .... .... .... .... దీక్ష**

( గత సంచిక తరువాయి )

"అసలు పెరగటమంటే ఏమిటి?"

అంతరంగంలో చర్చ యీ ఘట్టంలో నిలబడి ప్రాణం గిల గిల లాడుతోంది.

"నేను పెరిగాను"

"పెరగటమంటే ఏమిటి"

"అది ఒక రకమైన మార్పు."

"మార్పు అంటే?"

"ఒక రూపం పోయి మరోరూపం కనిపించటం."

"నిన్న మా యింటి గడపల్లో ఒక నాపరాయి వుంది. ఇవాళ్ళ ఒక కొండరాయి వుంది. నాపరాయి, కొండరాయిగా మారిందా?

"ఛీ,ఛీ, నాపరాయి పగిలిపోతే. కొత్త కొండరాయి వేశారు. దానికీ దీనికీ సంబంధం లేదు."

"అంటే నాపరాయి నశించింది. కొత్తగా కొండరాయి వచ్చింది. ఇది మార్పు కాదన్న మాటేగా?"

"ఇది మార్పు కాదు. ఒకే వస్తువులో, కొంత భాగం యథాతథంగా మిగిలిపోయి కొంతభాగమే రూపాంతరం చెందాలి. అప్పుడే మార్పంటారు."

"అంటే నువ్వు చెప్పిన దాన్ని బట్టి, మార్పు చెందే వస్తువులో రెండు భాగాలుంటాయని తోస్తోంది. స్థిరంగా ఉండే భాగం ఒకటి, మారే భాగం ఒకటి. అంతేనా?"

"అంతే"

"అయితే యితర వస్తువుల మాట మనకెందుకు? ఇప్పుడు పెరిగింది — అంటే మార్పు చెందింది - నువ్వుగదా! అంటే నీలో నీకే రెండు భాగాలున్నాయన్న మాట! అంతేనా?"

"అదెలా కుదురుతుంది? ఏదో చిక్కుతెచ్చి పెట్టావే."

"చిక్కేముంది? నీలో చాలా భాగాలు ఉన్నాయిగా! కాళ్ళు, చేతులు, తలా వగైరా, వగైరా"

"మరీ అంత వెక్కిరించకు. నా శరీరానికీ, నాకూ సంబధం ఏమిటి? గాఢ సుషుప్తిలో నాకు నేను కనిపిస్తూనే ఉన్నాను గదా! నాలో భాగాలు లేవు."

"అయితే నీ శరీరం పెరుగుతోందన్న మాట, పెరగనీ."

"శరీరం జడం కదుటయ్యా! అదెట్లా పెరుగుతుంది?"

"నీలో భాగాలు లేవు కనుక, నీకు మార్పు లేదు. జడం కనుక శరీరం పెరగదు. మరి పెరిగినట్టు కనిపిస్తోంది కదా దీన్నే మనాలి?"

సమస్య మరింత చిక్కుపడింది. పరిష్కరించాలనే పట్టుదల పెరిగింది. ఈ రెంటికీ పోరాటం విక్రమీగుతున్న కొద్దీ సత్యం

గొంతుకు పురిబిగిసినట్లు ప్రాణాలు గిలగిల్లాడుతున్నాయి.

"ఓహో, ఏదో అయింది. గొంతు చుట్టూ నిజంగానే యేదో బిగుసుకుంటోంది."

ఇహలోకంలోకి ఒక్కసారిగా దూకిన సత్యం మెడచుట్టు తడిమి చూసుకొన్నాడు చేత్తో. "అరె, సాలగ్రామమాల! రుద్రాక్షమాల!" అని ఆశ్చర్యం బయటకు వ్యక్తం చెయ్యబోయాడు.

మాట పెగలలేదు.

గొంతు పూడుకుపోయింది.

తెల్లగా తెల్లవారింది. సత్యానికి మంచం మీదినించి లేచే శక్తి లేదు. లేవవేమిరా అని కేకవేసి దగ్గరకొచ్చిన తండ్రి, పిల్లవాడి వాలకం చూసి నాడి చూశాడు. ఒళ్ళంతా పరిశీలించాడు. కెవ్వన కేక పెట్టాడు.

"గండమాలలురా" అని. (సశేషం)

Seeking the blessings of
His Holiness Parama Poojya
Sri Ganapati Sachchidananda Swamiji

**NAVEEN CONSTRUCTIONS**

5-1-898/c, AK Market
Koti. Hyderabad 500195
Tel : 510756, 515587

ACTIVITIES :- Construction of Apartments at Begumpet, Individual Houses at Nagole and Vanesthalipuram, Hyderabad.

## ఈ మాసంలో మన పర్వాలు

| | | |
|---|---|---|
| **29.10.94** నుంచి | | |
| | | కావేరీ అంత్య పుష్కరం |
| **10.11.94** వరకు | | |
| **2.11.94** | బుధవారం | నరక చతుర్దశి (తెల్లవారితే బుధవారమనగా తలంటి) |
| **3.11.94** | గురువారం | దీపావళి, ధనలక్ష్మీ పూజ |
| **5.11.94** | శనివారం | యమ ద్వితీయ (సోదరిచేతి భోజనం) |
| **6.11.94** | ఆదివారం | నాగుల చవితి |
| **11.11.94** నుంచి | | |
| | | భీమానదీ పుష్కరం |
| **22.11.94** వరకు | | |


Seeking the blessings of
His Holiness Parama Poojya
SRI GANAPATI SACHCHIDANANDA SWAMIJI

**GIANEY' S**

*SILK'S & SAREES*

Opp. Pulla Reddy Sweets, Abids,
Nampally Stn. Road,
Hyderabad.
Phones: 516982, 516983

Exclusive ShowRoom for Silk & Wedding Sarees

# దత్తసందేశం — విశ్వసందేశం

( దీ. 4.9.94 న భారత రాష్ట్రపతి గౌ॥ శ్రీ శంకర దయాళ శర్మ మైసూరు ఆశ్రమానికి విచ్చేసి "అవధూత కుటీరానికి" ఆవిష్కరణ చేసిన శుభతరుణంలో దేశాధ్యక్షులు చేసిన ప్రసంగపాఠం )

నా చిన్నతనంలో మా తండ్రి గారు దత్తాత్రేయుడి గురించి నాకు చెపుతూ ఉండేవారు. దత్తాత్రేయుడికి మూడు తలలు ఉన్నాయట. ఆ మూడు తలలు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల తత్వాలను ఒకే మూర్తిలో సమన్వయం చేస్తున్నాయట. " గురుర్ బ్రహ్మ. గురుర్ విష్ణుః. గురుర్ దేవో మహేశ్వరః, గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః " అనే శ్లోకం ఒకటుంది. అది కూడా ఈ తత్వాన్నే చెపుతోంది. కాగా ఆయనలో సృష్టి, పరిపాలన, సంహారాలు మూడూ కలిసి ఉన్నాయి. మన సంప్రదాయంలో సంహారమంటే భౌతిక సంహారమే. ఆత్మ నిరంతరం జీవించే ఉంటుంది. " నైనం ఛిందంతి శస్త్రాణి, నైనం దహతి పావకః " అంటోంది భగవద్గీత. ఇక ఆత్మ గురించి విచారించేదేమిటి? "వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి" అన్నట్లుగా ఈ శరీరం పాత వస్త్రం లాంటిది. దాన్ని తీసేసి క్రొత్త వస్త్రం వేసుకోవటమే క్రొత్త జన్మ. కనుక ఒక చింత ఎందుకు?

పుట్టటం, పెరగటం, గిట్టటం ఇవి జీవితంలో భాగాలు. నిజానికి ఈ మూడు ఒక్కటే. పుట్టిన జీవే పెరుగుతాడు, మరణిస్తాడు. కనుక ప్రతి జీవి మరణాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఏవో పనులు చేయటం చింతలలో మునగటం ముఖ్యం కాదు. జీవి మరణించటానికే పుడతాడు. కానీ జీవించి ఉన్న సమయంలో ఇతర జీవులకు మేలు చేయటం ముఖ్యం. ఇదే ప్రధాన సందేశం.

ఇదే సేవా సందేశం. ఇదే అభేద సందేశం. దత్తాత్రేయుడు, కామధేనువు, కుక్కలు ఇవన్నీ ప్రక్కన పెట్టుకోవడంలో ప్రత్యేక సందేశం ఉందని చెపుతారు. అదే సేవా సందేశం. ఆ జంతువుల గుణాలను కూడా నేర్చుకోవాలని గూడా సందేశమే. కుక్క నిరంతర జాగరుకతను నేర్పుతోంది. కామధేనువు విశ్వప్రేమను నేర్పుతోంది. అంతేగాక, మనం భగవంతుణ్ణి అనేక మార్గాలలో పొందవచ్చునని గూడా ఈ సంకేతాలు మనకు చెపుతున్నాయి.

భిన్నాభిప్రాయాలలోనే ఏకాభిప్రాయము, వైవిధ్యంలోనే ఏకత్వము ఈనాటి మన సమాజానికి ఎంతో అవసరం. అందుకనే ఈనాడు దత్తాత్రేయుడు మనకు ఎంతో అవసరం. ఇప్పుడు ఇక్కడ వేదఘనపాఠులకు సన్మానం చేశారు. ఋగ్వేదంలో "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" అని ఉంది. సత్యం ఒకటే. భగవంతుడు ఒకటే. అందుకే భగవంతుడే సత్యం. సత్ అంటే బ్రహ్మ; సత్ అంటే నిత్యం ఉండేది, సత్ - చిత్ - ఆనంద ఇవన్నీ పరబ్రహ్మనే చెపుతాయి. యజుర్వేదం ఈనాడు మన సమాజానికి కావలసిన ప్రజాస్వామ్య సందేశాన్ని అందిస్తోంది. "గణానాం త్వా గణపతిం హవామహే" అనే మంత్రంలో గణపతి అంటే ఈనాటి గణతంత్రానికి దేవత. అదే గణపతికి ఈనాటి సమాజంతో సంబంధం. గణతంత్రం ( ప్రజా తంత్ర రాజ్య విధానం ) మన దేశంలోను, మరికొన్ని దేశాలలోను ఉన్నది. వారందరికీ ప్రతినిధి గణపతి. ప్రజాస్వామ్య విధానం మందకొడిగా సాగుతుందని ఒక ఆక్షేపమున్నది. గణపతిలో ఎలుక దానినే సూచిస్తోంది. నిజమే. నడక నిదానమే. కానీ, అదే సత్ఫలితాలను ఇస్తుంది. ఈ సందర్భంలో మీకు గణపతికి, కుమారస్వామికి జరిగిన పోటీ గురించిన కథను గుర్తు చేస్తాను. కార్తికేయుడు రాక్షసులపై గెలిచి దేవతలకు ఉపకారం చేసి ఉన్నాడు. అతని

**శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి**

దివ్య ఆశీస్సులతో

వధువు: చి॥ల॥సౌ॥ **విజయలక్ష్మి**

తలారి కోటయ్య, ఉయ్యూరమ్మల కనిష్ఠ పుత్రిక

వరుడు: చి॥ **ఏడుకొండల స్వామి**

(మహారాజశ్రీ జాజుల రంగారావుగారి ద్వితీయ పుత్రుడు)

వివాహం: 18-6-94న కోళ్ళపాలెం గ్రామంలో

---

వరుడు: చి॥ **వెంకట కాశీవిశ్వనాథం**

తలారి కోటయ్య, ఉయ్యూరమ్మల జ్యేష్ఠ పుత్రుడు

వధువు: చి॥ల॥సౌ॥ **జ్యోతి**

(చిరంజీవి నగుళ్ళ వెంకటేశ్వర రావు గారి పుత్రిక)

వివాహం: 19-6-94న చావలిపాడు గ్రామంలో జరిగినది.

శ్రీ అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య-జగద్గురు

**శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి**

దివ్య ఆశీస్సులతో

వధువు: చి॥ల॥సౌ॥ **వీర వెంకట నాగలక్ష్మి మల్లీశ్వరి**

ఇమ్మిడిశెట్టి సుబ్బారావుగారి ద్వితీయ పుత్రిక

వరుడు: చి॥ **లోకేశ్వరరావు**

(లేటు కంభంపాటి వెంకటరాజగోపాలరావుగారి కనిష్ఠపుత్రుడు)

సమయం: 31-8-94 ఉదయం గం॥ 7:59 ని॥లకు

ఆర్యవైశ్య కళ్యాణ మండపం,

ఆకివీడులో జరిగినది.

వాహనం నెమలి. వేగంగా పరిగెడుతుంది. గణపతి వాహనం ఎలుక. కానీ, అతడు బుద్ధిబలంతో తల్లిదండ్రులకు ప్రదక్షిణం చేసి పోటీలో నెగ్గాడు.

ఈ కథలో యుద్ధదేవత ఓడిపోయి గణతంత్ర దేవత గెలిచాడు. ఇదే ఈ కథలో సందేశం. మన పురాణ కథలన్నింటికీ గంభీరమయిన సందేశాలున్నాయి. ఇక్కడ శివుడంటే జనకళ్యాణం. గణపతి దానికి ప్రదక్షిణం చేశాడు. గణపతిలో ఇంకా అనేక తత్త్వాలున్నాయి. అయన ప్రణవాన్ని చూపిస్తున్నాడు. మరో విధంగా చూస్తే 1,2,3 మొదలైన సంఖ్యలన్నీ అయనలో ఉన్నాయి. ఈ సంఖ్యలే విజ్ఞాన శాస్త్రానికి పునాదులు.

ఇక సామవేదం "సంగచ్ఛధ్వం సంవదధ్వం .... .... .... సమానీ వ అకూతిః" అని చెపుతోంది. దీని అర్థం నాకిలా తోస్తోంది. రండి కలిసి కూర్చోండి, చర్చించుకోండి, ఒక నిశ్చయానికి రండి. ఆ వచ్చిన నిశ్చయాన్ని మీరంతా కలిసి ఆచరించండి. ఇదే ఈనాటికి కావలసిన సందేశం. ఒకసారి ఢిల్లీ యూనివర్సిటీ వారు హంగరీ అధ్యక్షుడిని సత్కారం చేసినపుడు నేను ఈ విషయాన్ని ఆయనకు వివరించాను. కలసి చర్చించు కోవటం, నిర్ణయాన్ని అందరూ అమలు పరచటం అన్నవే ప్రజాస్వామ్యానికి సారమని నేను చెప్పాను. భేధాలు ఉంటాయి. కానీ, ఒక ఏకాభిప్రాయానికి రావాలి, వచ్చి అనుసరించాలి. ఇదే వేద సందేశం. వేదానికి యజ్ఞ పరమైన అర్థం కూడా ఉంది. కానీ, యజ్ఞమంటే కూడా ఒక ఉన్నత ఆశయం కోసం తనను తాను సమర్పించుకోవటమే.

సామవేదం యొక్క స్వరూపం కొంచెం భిన్నంగా ఉంటుంది. దాన్ని గానం చేస్తారు. ఎందుకు? మనకు నాదబ్రహ్మలో విశ్వాసముంది. విభిన్నమయిన స్వరాలు పరస్పర సమన్వయంతో కలిసిఉండటమే సంగీతం. ఈ సమన్వయసహజీవనాన్నే సామవేదం

మనకు బోధిస్తోంది. ఈనాడు సంగీత ప్రభావం ప్రపంచంలో గుర్తింపు పొందుతోంది. సంగీతం శారీరక, మానసిక రుగ్మతలను పోగొట్టగలదని, ప్రశాంతిని అందించగలదని ప్రపంచానికి తెలుస్తోంది. అయితే ఈనాడు సామవేదాన్ని సరిగా గానం చేయగల వాళ్ళు కొద్దిమంది మాత్రమే మిగిలి ఉన్నారు.

పృథ్వీ సూక్తంలో విభిన్న విశ్వాసాలు గలవారు ఈ భూమి మీద నివసిస్తున్నారని వారందరికీ శాంతి కలగాలని చెపుతోంది ఇది చెప్పేది నేను కాదు. పృథ్వీ సూక్తం చెపుతోంది. ఎదురుగా ఈ వేదపండితులు కూర్చుని ఉన్నారు కనుక, ఆ సూక్తాన్ని నేను గానం చేయటం లేదు. " ఓ పృథ్వీ! వారందరి పట్లా దయగా ఉండు " అని చెపుతోంది. దాన్నే మీరు కూడా అనుసరించండి. విభిన్న విశ్వాసాలు గల వ్యక్తులతో కలిసి జీవించండి. ఇదే ఈ నాటికి కావలసిన ఏకతా సందేశం. ఇది విశ్వజనీన సందేశం.

నేనిక్కడ ఇలా ఎందుకు మాట్లాడుతున్నానంటే ఇక్కడి సందర్భం ఇలాంటిది. సేవా సందేశం_ ఇదే క్రైస్తవ మత సందేశం. నీ పొరుగువారిని ప్రేమించు అన్నారు ఆయన. ఇస్లాం సందేశం కూడా ఇదే. ప్రజాసేవే దైవసేవ అని ఆ ప్రవక్త స్వయంగా చెప్పారు.

అయితే ఇప్పుడు నాదేశం చేస్తున్నదేమిటి? దత్తాత్రేయుల సందేశం ఈనాటికీ ఉపయోగపడుతుందని నేను చెప్పి ఉన్నాను. అదే సామరస్య సందేశం. తైత్తిరీయోపనిషత్తులోని శిక్షావల్లిలో కూడా అదేవుంది. "మాతృ దేవో భవ సత్యం వద, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ" ఇలా ఉపదేశాలు వున్నాయి. ఆచార్యుడు అంటే ఆచరించి చూపించేవాడు. అట్టి గురువు తను స్వయంగా ఆదర్శంగా జీవించాలి. భగవాన్ దత్తాత్రేయుడు అలా చేశాడు. ఆయన

సామరస్యం కల్పించాడు. బోధించాడు. ఆర్తులకు రక్షణ ఇచ్చాడు. అదే ఆయన సందేశం. విశ్వసందేశం. ఇక్కడ విశ్వ అంటే విభిన్న మతాలనే కాదు, విభిన్న దేశాలు. విభిన్న ఆదర్శాలు అన్నీ వస్తాయి.పోట్లాటలెందుకు.? ప్రపంచంలో విభేదాలన్నీ ఉండగానే శాంతిగాఉండవచ్చు. కలహాలు ఎందుకు? ఇదే పురాతన వేద శాంతి పాఠం చెప్పింది.

ఒకసారి నేను కమ్యూనిస్టు నాయకుడైన గర్బాచెవ్ గారికి బిరుద ప్రదానం చేస్తూ వున్నాను. నా ఉపన్యాసంలో వున్నట్టుండి శాంతిపాఠం చదివాను. "పృథ్వీ శాంతిః" భూమి మీద శాంతి లభించుగాక, నీటి మీద శాంతి లభించుగాక, యుద్ధాలు లేకుండు గాక."ద్యౌః శాంతిః" ఎక్కడా యుద్ధాలు లేకుండుగాక. అంతరిక్షం శాంతిః ఇతర లోకాలలో మనకు అపకీర్తి తెచ్చే బల ప్రయోగం జరుగకుండుగాక. కానీ, ఈ రోజు మనం దేశాలు దేశాలు పోట్లాడుకొంటున్నాం. అయితే, వనరక్షణ గురించి మాట్లాడు కుంటున్నాం. శాంతిపాఠంలో "వనస్పతి శాంతిః" అని ఓషధయః శాంతిః అని వుంది. వేదాలలో చెప్పారు. మనం ఆచరిస్తున్నామా? మానవజాతి సురక్షితంగా వుంచుకున్న వాఙ్మయం వేదమని నేనెపుడూ చెపుతూ వుంటాను. ఎందుకంటే వాటిని ఉచ్చరించటానికే ఒక ప్రత్యేకత వుంది. అందుకనే అవి ఇప్పటిదాకా నిలిచాయి. బాల్యంలో ఈ వేదాలను ఇలా వల్లెవేయటం ఎందుకని


పరమపూజ్య శ్రీ స్వామీజీ వారి దివ్యాశీస్సులనర్థిస్తూ

**దిలీప్ కుమార్ అగర్వాల్**

ప్రొ॥ **దిలీప్ క్లాత్ ఎంపోరియమ్**

విజయనగర్ కాలనీ, హైదరాబాదు.

**Specialists in: Wedding Sarees, Suitings & Shirtings**

**Phones: Shop: 802860, 801482**

అడిగాను. అలా జరక్కపోతే అవి మన తాతముత్తాతల నాటిలాగా నే ఇవాళ కూడా నిలిచి వుండేవి కాదు. తాతముత్తాతలంటే నా వుద్దేశ్యం మొత్తం మానవ జాతి. మన అన్నప్పుడు కూడా నా వుద్దేశ్యం మానవ జాతే. ప్రపంచంలో ఇవాళ అందరూ అవి 6,000 సంవత్సరాలకన్నా పాతవే అని నమ్ముతున్నారు. ఆనాటి మన పూర్వీకులు యీనాటి మనం చెప్పుకునే వైజ్ఞానికుల కన్నా, హేతువాద పరుల కన్నా, ఎక్కువ ఊహాశక్తి కలవారే. ఇది మనం అర్థం చేసికోవాలి.

ఒక మనిషి దగ్గరికి చేరటానికి అనేక దారులు వుంటాయి. అదే గీత చెప్పింది. అదే ఖురాన్ చెప్పింది. ఆ మతాలకు వారి వారి ప్రవక్తలు వున్నారు, భాషలున్నాయి. అయినా, వారు చెప్పింది ఒక్కటే. ఈ రోజు మాత్రం అన్నీ విభేదాలే. ఈ సోషలిజం కాపిటలిజం, మొదలైన వాటి లక్ష్యం ఏమిటి? ప్రజాక్షేమమే. ప్రజాక్షేమం కోసమే ఈ ఆర్థిక విధానమని, ఆ ఆర్థిక విధానమని కొట్టుకుంటున్నారు, అందుకనే వారికేమీ అందదు. శాంతి లభించదు. అందుకే ఈనాటి ప్రపంచానికి సామరస్యం కావాలి. దగ్గరికి చేరటం కావాలి. అదే భగవాన్ దత్తాత్రేయుల సందేశం. దగ్గరకు రా, భేదాలు వద్దు, ఒక్కటే. తేడాలు లేవు! అదీ మనకు కావలసింది.

నేను నాదబ్రహ్మ గురించి ప్రస్తావించాను. త్రిమూర్తిలో నాదబ్రహ్మముంది. రుద్రాక్ష, కమండలము, వగైరాల అంతరార్థం జోలికినేను పోనుగానీ, ఒక్కమాట మాత్రం చెపుతాను. మనదేవతల చిత్రపటాలు చూస్తే ప్రతీ వారికి ఏదో విధంగా, ఏదో ఒక నాదంతో సంబంధముంది. విష్ణువుకి వేణువుంది, శివుడికి డమరువుంది, బ్రహ్మకు వీణ వుంది. తాండవంలో అన్నీ వున్నాయి. వ్యక్తిలో కూడా శారీరక, మానసిక, భౌతిక సుఖాలు వేరువేరుగా వున్నాయి. వీటన్నిటికీ సామరస్యం కావాలి. ఈ సామరస్యం లేకపోతే, నువ్వెంత చదివినా ప్రయోజనం లేదు. చదవటానికి ఫలం

Offering Respectful Pranams
at the Lotus feet of
Dattavadhoota Parama Poojya Sadguru
Sri Sri Sri Ganapati Sachchidananda Swamiji



**Fenoplast Limited**
**Feno Fibre Limited**

360-8, Chennoy Trade Center
III Floor, Parklane, Secunderabad-3

Tel : 840322
840722

Telex : 0425-6146

FENO IN
" GREATFEEL "
The finest expression in PVC foam
Leather Cloth And PVC Rigid / Soft Film

"Hygiephen, Clariphen Ultraphen, Flexiphen"
Ultimate in quality PVC Films

Factories (Units) :- I Patancheru, II & III Nandigaon vill,
Medak Dt. A.P.

భగవంతుని చేరడమే. సామరస్యంతో చదివితే భగవంతుడు ప్రతి చోట వున్నాడు. ఇది నిత్య సత్యం.

కొందరు హేతువాదం అంటూ వుంటారు. హేతువాదం అంటే ఏమిటి? అందుకే ఇదంతా చెప్పాను. ఈ హేతువాదులు " వాడికి హేతువు లేదు, వీడికి హేతువు లేదు " అని చెప్తారు. దాంతో కలహం ప్రారంభమవుతుంది. హేతువాదిగా వుండే మనిషి ఇతర మనుష్యులకు వేరే అభిప్రాయాలు వుండ వచ్చునని తెలుసుకుంటే, ఇక పోట్లాటెందుకు? అదే అసలైన హేతువాదం తక్కినది కాదు. అధ్యయనం చేయండి.'అక్స్ఫర్డ్' యూనివర్సిటీ నుంచి కొందరు వచ్చారు. కొందరిది కేంబ్రిడ్జి యూనివర్సిటీ, వారూ వీరు విభేదించుకోవాలా? ఈరోజు గురుదేవదత్తపీఠం వారు, గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు నన్ను బిరుదిచ్చి సత్కరించారు. నాకు గొప్ప గౌరవం జరిగింది. మీ అందరికీ నా కృతజ్ఞతలు.

నేనింత ఎందుకు మాట్లాడానంటే తమని తామే హేతువాదులమని భావించు కొనే వారి కోసం మాట్లాడాను. అలాంటి వారున్నారు. నేను మాట్లాడింది మీకు హేతురహితంగా లేదని నేనుకుంటున్నాను. మరి నా ప్రవచనంపట్ల మీ కెందుకు కోపం? నేనొక గుడికి వెళితే, మరొకడు మసీదుకి వెళితే, వేరొకడు చర్చికి వెళితే, ఇంకొకడు ఎక్కడికీ పోకపోతే, మీకెందుకు కోపం? చింత ఎందుకు? మనకు షడ్దర్శనాలున్నాయి. షణ్ముఖుడు వున్నాడు, చతుర్ముఖ బ్రహ్మ వున్నాడు, నాలుగు వేదాలున్నాయి. మీకు తెలుసు, ఇవన్నీ సరిగా మనం అర్థం చేసికోవాలి. దీని గురించి మనం లోతుకు ఆలోచించటం లేదు. ఉదాహరణకు వేదానికి శ్రుతి అని పేరు వుంది. శ్రుతి అంటే వినటం. వేదాలను వింటే చాలని అర్థమా?

కాదు. అవి ఒక తరం నుంచి మరో తరానికి వినికిడి వల్ల వస్తుంది. అందుకే అది శ్రుతి.

మన దేశం యొక్క హేతుబద్ధత ఏమంటే, మనం అందరికీ ఆతిథ్యం యిచ్చాం. యూదులను ఆదరించాము. "బోస్టన్" యూనివర్సిటీ నుంచి ఒక గొప్ప పండితురాలు వచ్చి మనదేశంలో మూడు సంవత్సరాలు ఉండి ఒక పుస్తకం వ్రాసింది. నా దగ్గర ఒక ప్రతి ఉంది. ఆ గ్రంథంలో యూదులు 'కొంకన్' సముద్ర తీరంలోను, తరువాత కొచ్చిన్ లోను, బొంబాయి లోను ఎలా స్థిరపడ్డారో వివరించింది. గ్రంథంలో ఒకే ముఖ్యాంశముంది. జాతి వ్యతిరేక భావం లేనిది "భారతదేశం" ఒక్కటే అని. క్రైస్తవమతం యూరోపుకు చేరక ముందే భారతదేశంలోకి వచ్చిందని ప్రజలకు ఎలా తెలుస్తుంది?

(సశేషం)

---

## ప్లేగుకు మందు

అక్టోబర్ 9న బెంగుళూరులో జరిగిన దివ్యనాద చికిత్సాకచేరీ సందర్భంగా ప్లేగు వ్యాధిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ స్వామీజీ ఇలా అన్నారు.

ఒక తులం వేపాకు, 6 మిరియాలను నీటిలో బాగా కాచి ఆ పదార్థాన్ని బాగా నూరి మాత్రలు చేసి 5 రోజులు తినాలి. ప్లేగు రోగం మాయమవుతుంది.

ఎండిన వేపాకు, దశాంగం సమభాగాల్లో కలిపి సాంబ్రాణి పొగ వేస్తే ప్లేగు వ్యాపించదు. రోగ నిరోధకంగా పంటికి వేపనూనె రాసుకుని 7 రోజులు స్నానం చేస్తే ప్లేగు దరిదాపులకు రాదు.

---

★

## అనుభవాలు

( ఆధ్యాత్మిక మార్గంలో అనుభవాలు మైలురాళ్ళ వంటివి. ఒక్కొక్కసారి అవి భక్తులకు కొండ గుర్తులు! వేరొకప్పుడు అవి సుదూర తీరాలను సూచించే దీపగృహాలు! అందుకే భక్తులకవి అమూల్య నిధులు. ఈ దృష్టితోనే శ్రీ గురుదేవులతో భక్తుల అనుభవాలను ధారావాహికగా అందిస్తున్నాము. )

### శ్రీ నటేషన్, మద్రాసు-

(తమిళనాడులో అతి ప్రముఖ భవననిర్మాణ సంస్థ - అనుభవ ఫౌండేషన్స్ అధినేత, టీక్ అడవులు మొదలైన అనేక పెద్దతరహా వ్యాపారాల అధినేత.)

నాకు ప్రార్థన చేయటం పెద్దగా అలవాటు లేదు. ఎప్పుడైన సరదాగా ఒక గుడికి వెళ్ళిరావటం వుండేది. అంతకు మించి ఏమీ లేదు ఎప్పుడైనా ప్రార్థన చేసి వుంటే మానసిక ప్రశాంతి కోసం చేశానేమో. కోరికల కోసం ప్రార్థన చేయటం ఎప్పుడూ లేదు.

అయితే 1993 డిశంబరులో మైసూరులో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీని దర్శించినప్పుడు ఒక విచిత్రమైన అనుభవం జరిగింది. ఒక అద్భుతమైన ప్రశాంతి ఆవహించింది. నాకు అంతు లేని ఆనందం కలిగింది. నన్ను గమనించి నడిపించగల వ్యక్తిని కలుసుకున్నానని జీవితంలో ప్రప్రథమంగా తోచింది. నేనాయనను విశ్వసించటం ప్రారంభించాను. ఈ విశ్వాసం నాలో ఒక అపూర్వ ప్రశాంతిని కలిగించ సాగింది. ఒక వ్యక్తి తన యొక్క ఆధ్యాత్మిక ప్రశాంతి కోసం మరొక వ్యక్తి మీద విశ్వాసం ఉంచ వలసి రావటం నమ్మశక్యం కానిదిగా కనిపించవచ్చు. కానీ, నా విషయంలో ఇది ఎంతో తృప్తి కరంగా ఫలితాల నివ్వటం నాకు కనిపిస్తోంది.

నేను ఇతర దేవతలను ప్రార్థించినట్లే శ్రీ స్వామీజీని కూడా ప్రార్థిస్తాను. "జయగురుదత్త" అని స్మరిస్తాను. నాలో ప్రశాంతిని, స్వాస్థ్యాన్ని, కలిగించే శక్తి ఆ మంత్రంలో ఉంది.

శ్రీ స్వామీజీ సాంప్రదాయికంగా మతం అనుకునేదాన్ని ప్రచారం చెయ్యరు. విశ్రాంతిలేని ఆత్మలకు సంగీతమే ఉపశమనం కలిగిస్తుందని, ఊరటనిస్తుందని ఆయన విశ్వాసం. ఆయన సంగీతం నా హృదయంలోకి చొరబడి ప్రశాంతిని కురిపిస్తుంది. రోజల్లా శ్రమించి పని చేశాక, ఇంటికి వచ్చి ఆయన పటం ముందు కూర్చొని జయగురుదత్త అని స్మరిస్తూ ఉంటాను. కొద్దిసేపు ఆయన సంగీతం వింటూ ఉంటాను. ఆ నాదం నాలోని మానసిక వత్తిడిని (టెన్షన్) పూర్తిగా ప్రక్షాళన చేస్తుంది.

("ది వీక్" పత్రిక 24.7.94 వారి సౌజన్యంతో)

(మీ అనుభవాలను సంగ్రహంగా వ్రాసి పంపండి. ప్రచురణ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలతో "భక్తిమాల" ను ఇబ్బంది పెట్టకండి. తుది నిర్ణయం భక్తిమాలదే కానీయండి.)

పంపవలసిన చిరునామా—

సంపాదకులు, భక్తిమాల (**అనుభవాలు**)
శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమము
దత్తనగర్, మైసూరు - 570 004

## నూతన వధూవరులు

**1** చి॥ బాలక్రిష్ణారెడ్డి చి॥సౌ॥ సుశీల ల
వివాహము 24.8.94 న హైదరాబాదులో జరిగినది.

**2.** చి॥సౌ॥ **మాధవి**, చి॥ **సతీష్ కుమార్ రెడ్డి** ల
వివాహము 31.8.94 న సికింద్రాబాదులో జరిగినది.

**వీరిపై శ్రీ గురుదేవుల కృప వర్షించుగాక.**

## SRI SWAMIJI'S TOUR PROGRAMME

| | |
|---|---|
| 19 10 94 | Mysore - Pondicherry |
| 19 10 94 to 24 10 94 | Programmes in Pondicherry |
| 24 10 94 | Pondicherry - Madras - Kuala Lumpur |
| 30 10 94 | Kuala Lumpur - Singapore |
| 1 11 94 | Singapore - London |
| 8 11 94 | London - Port of Spain ( West Indies ) |
| 15 11 94 | Port of Spain - London - Madras |
| 16 11 94 | Madras - Mysore |

Note :- Tour schedule subject to change.

—o—

బుద్ధి ర్బలం యశో ధైర్యం
నిర్భయత్వ మరో గతా।
అజాడ్యం వాక్పటుత్వం చ
హనుమత్ స్మరణాత్ భవేత్

తెలివి, బలము, కీర్తి, ధైర్యము, భయం లేకపోవటం, ఆరోగ్యం, చురుకుతనం, శక్తి వంతమైన వాక్కు —ఇవన్నీ కేవలం హనుమంతుని స్మరణ వల్ల వస్తాయి.

( ఈ సంవత్సరం ఆంజనేయ ధ్యానం ముఖ్యం - శ్రీ స్వామీజీ )

Printed and Published by K. V. Krishna Murthy for
Sri Bhakti Mala Trust, Mysore at Sri Lakshmi Narasimha Mudrana
Sri Ganapati Sachchidananda Ashram, Mysore 570 004 (India)






BRAHMAN


KRNN. 74, KANNADA KRNN. 75, ENGLISH KRNN.

